క్లుప్తంగా

'నానో టెక్నాలజీ' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

టెక్కలి: నానో టెక్నాలజీపై టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకట మారుతీప్రసాద్ రచించిన పుస్తకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ది టెక్ట్స్ బుక్ ఆఫ్ నానో టెక్నాలజీ అనే పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. బీటెక్, డిగ్రీ విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని డైరెక్టర్ నాగేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, అధ్యాపకులు శాంతికుమార్, రమణయ్య, పి.దినకర్, వై.లక్ష్మణరావు పాల్గొన్నారు.

చింతామణికి బంగారు ఆభరణం వితరణ



ఆభరణాన్ని అందజేస్తున్న బాలభాస్కరరావు

కవిటి: ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం, కవిటి గ్రామదేవత చింతామణి అమ్మవారికి దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు ప్రశంసనీయమైనవని కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. కవిటికి చెందిన బెందాళం బాలభాస్కరరావు తనతల్లి పేరిట తులం బంగారపు ఆభరణాన్ని అమ్మవారికి వితరణగా ప్రకటించారు. ఈ మేరకు చింతామణి అమ్మవారి ఆలయ కమిటీ పెద్దలసమక్షంలో దీన్ని మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెందాళం వెంకటేశ్వరరావు, పాండవ శేఖర్, ఆరంగి మధు, బాలక శ్రీనివాసరావు, పొల్లాయి లక్ష్మణమూర్తి, ఆరంగి త్రివిక్రమరావు, జన్ని లోకనాథం, బావన రవి ఉన్నారు.

నాట్య కళాకారులకు సన్మానం

సోంపేట: హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 24వ తేదీ గిన్నిస్ వరల్డ్ రికార్డు నమోదు కోసం జరిగిన నృత్య ప్రదర్శనలో పట్టణానికి చెందిన నటరాజ నాట్యకళామండలి కళాకారులు పాల్గొన్నారు. వీరంతా తిరిగి సోంపేట చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక రోటరీ క్లబ్ ప్రతినిధులు కళాకారులను దుశ్శాలువాలతో సోమవారం సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. రోటరీ ప్రతినిధులు మాట్లాడుతూ.. సోంపేటకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడానికి కృషిచేశారని అభినందించారు. శిక్షకురాలు ఇద్దిి కామేశ్వరి, రోటరీ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు, ప్రతినిధులు కృష్ణారావు, రవి కుమార్, వెంకటరమణ, చలపతి ఉన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

కంచిలి: సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని కంచిలిలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. పార్టీ నాయకుడు నారాయణ స్వామి మాట్లాడుతూ.. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, హక్కుల కోసం ఆవిర్భవించిందన్నారు. నాయకులు దొండపాటి అమ్ములు, లోకనాథం, పైడి తల్లి ఉన్నారు.

సంకల్పయాత్రలో భాగస్వాములు కావాలి

వజ్రపుకొత్తూరు/ వజ్రపుకొత్తూరు రూరల్: ప్రతీ పౌరుడు వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగస్వాములు కావాలని ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ కోరారు. దేవునల్తాడ, బాతుపురం గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 17 సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆయుష్మాన్‌భవ లబ్ధిదారులకు హెల్త్ కార్డులను అందజేశారు. ఏపీఎం కె.జాంభవతి, ఈఓపీఆర్డీ డి.తిరుమలరావు, సర్పంచ్ టి.వరదరాజు, లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు ఎస్.వెంకన్న ఉన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

కాశీబుగ్గ: పలాసలోని సత్యసాయి మందిరంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సత్యసాయి, శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ సమన్వయంతో నిర్వహించిన ఈ శిబిరంలో పలువురు నేత్ర పరీక్షలను చేయించుకున్నారు. వీరిలో 32 మందిని శస్త్రచికిత్సల కోసం వైద్యులు రిఫర్ చేశారు. కార్యక్రమంలో సత్యసాయి కమిటీ సభ్యులు, శంకర్ ఫౌండేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల కోసం ప్రత్యేక కార్యాచరణ

కోటబొమ్మాళి: రానున్న ఎన్నికల నేపథ్యంలో టెక్కలి డివిజన్‌లో శాంతిభద్రతలపై ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశామని డీఎస్పీ బాలచంద్రారెడ్డి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా కోటబొమ్మాళి పోలీసుస్టేషన్‌ను మంగళవారం సందర్శించి మాట్లాడారు. నూతన సంవత్సరాన్ని యువకులు శాంతియుతంగా చేసుకోవాలని అన్నారు. టెక్కలి సీఐ సూర్యచంద్రమౌళి, ఎస్సై షేక్ మహమ్మద్ అలి ఉన్నారు.

మాజీ కౌన్సిలర్ మృతికి సంతాపం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ గాలి కృష్ణారావు తల్లి చెంచమ్మ అనారోగ్యంతో మరణించారు. దీంతో ఆమె కుటుంబాన్ని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, కౌన్సిలర్లు బోర చంద్రకళ, బోనెల రాము, బడగల బళ్లయ్య, వల్లభ వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరంభం అదిరింది

- ప్రారంభమైన 'ఆడుదాం-ఆంధ్రా' క్రీడా పోటీలు
- ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు

ఊరూరా ఆట ఆరంభమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సాహించాలనే ఉద్దేశంతో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన 'ఆడుదాం-ఆంధ్రా' కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. వయస్సుతో సంబంధం లేకుండా ఉత్సాహంగా పాల్గొన్నవారు క్రీడా స్ఫూర్తిని చాటారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పోటీలను ప్రారంభించారు. విద్యార్థులు, యువకులు, వృద్ధులు సైతం తమకు నచ్చిన ఆటలో తలపడ్డారు. కబడ్డీ, క్రికెట్, ఖోఖో తదితర పోటీలను నిర్వహించారు. ఆటల నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు పక్కాగా ఏర్పాట్లు చేశారు.



టెక్కలి: క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి, ఎంపీపీ సరోజనమ్మ



కవిటి: పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ కడియాల పద్మ



టెక్కలి: ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆడుదాం-ఆంధ్రా క్రీడల్లో బ్యాటింగ్ చేస్తున్న జేసీ ఎం.నవీన్ కుమార్

ఆరోగ్యాంధ్రప్రదేశ్ కోసమే 'ఆడుదాం-ఆంధ్రా'

టెక్కలి: గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించడంతో పాటు ప్రజలందరూ ఆరోగ్యంగా, మానసికంగా ధృడంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌కుమార్ అన్నారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆడుదాం-ఆంధ్రా క్రీడలను మంగళవారం జేసీతో పాటు వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి ప్రారంభించారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు

కవిటి: క్రీడలతో స్నేహసంబంధాలు బలోపేతమవుతాయని ఎంపీపీ కడియాల పద్మ అన్నారు. 'ఆడుదాం-ఆంధ్రా' క్రీడలను కవిటిలో లాంఛనంగా ప్రారంభించారు. అన్ని గ్రామసచివాలయాల పరిధిలో పోటీలను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు కడియాల ప్రకాష్, స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు నీలాచలం, పి.నేతాజీ, వై.నీలయ్య, వై.అశోక్, పీఎం తిలక్, బి.రమణ,అధికారులు శివాజీపాణిగ్రాహి, పి.రామచంద్రరావు, కె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులు సత్తా చాటాలి

ఇచ్ఛాపురం రూరల్: గ్రామీణ క్రీడాకారులు తమ సత్తా చాటాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. కొళిగాం ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రీడాకారులతో క్రికెట్, బ్యాడ్మింటన్ ఆడి ఉత్సాహ పరిచారు. సీడాప్ చైర్మన్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు నారాయణమ్మ, పీఏసీఎస్ చైర్మన్ నర్తు నరేంద్ర, మండల కన్వీనర్ పి.రాజశేఖరరెడ్డి, ఎంపీడీఓ కె.రామరావు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీసేందుకే..

సంతబొమ్మాళి: గ్రామీణుల్లో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. నౌపడ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలను ప్రారంభించి మాట్లాడారు. స్థానిక సర్పంచ్ పిలక బృందాదేవి, పీఏసీఎస్ డైరెక్టర్ పి.రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు బి.సుధాకర్, సచివాలయ సిబ్బంది ఉన్నారు. భావనపాడులో జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి పోటీలను ప్రారంభించారు.

గ్రామీణ క్రీడాకారులను తీర్చిదిద్దడమే లక్ష్యం

సోంపేట: గ్రామీణ క్రీడాకరులను గుర్తించి వారిని నాణ్యమైన క్రీడాకారులగా తీర్చిదిద్దడమే ఆడుదాం ఆంధ్రా లక్ష్యమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సోంపేట పట్టణంలో పోటీలను ప్రారంభించి మాట్లాడారు. దేశచరిత్రంలో ఏరాష్ట్రంలో లేనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడల్లో నూతన అధ్యాయానికి తెరలేపారన్నారు. ఎంపీపీ నిమ్మన దాస్ ఎంపీడీవో బెందాళం వెంకటరమణ, సోంపేట సర్పంచ్ నగిరి ప్రభావతి, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు, పార్టీ నాయకులు మల్లా వెంకటరమణ, కొంచాడ నెహ్రూ, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మందసలో..

మందస: మండల వ్యాప్తంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ప్రారంభమైంది. హరిపురం పాఠశాలలో పోటీలను ఎంపీపీ డొక్కరి దానయ్య, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, హరిపురం, బాలిగాం సర్పంచ్‌లు జగన్నాథపురం పురుషోత్తం, తలగాన చంద్రశేఖర్ ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

రాష్ట్ర భాగస్వామ్యం పెంచడమే ధ్యేయం

నందిగాం: జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో మన రాష్ట్ర క్రీడాకారుల భాగస్వామ్యం పెంపొందించాలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి క్రీడాభివృద్ధికి పాటుపడుతున్నారని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలిసి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఎంపీడీవో శివప్రసాద్, ఈఓపీఆర్డీ రాజారావు, ఎంఈవో నర్సింహులు, పీఈటీలు శ్రీనివాసరావు, రమేష్, కురమాన బాలకృష్ణారావు, తమిరె ఫాల్గుణరావు, అంబోడి విష్ణు, రోణంకి ధర్మారావు, పోలాకి మోహనరావు, రోణంకి బాబూరావు, కవిటి వీరన్న పాల్గొన్నారు. హరిదాసుపురంలో స్థానిక నాయకులు కణితి నారాయణమూర్తి, రామచంద్రుడు క్రీడలను ప్రారంభించారు.

వజ్రపుకొత్తూరు: మండల వాప్తంగా ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. అమలపాడులో సర్పంచ్ దున్న రత్నం బాలరాజు పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గోవిదపురం, దేవునల్తాడ, పాతటెక్కలి, పీఎంపురం, రెయ్యపాడు, మంచినీళ్లపేట, బెండి, తదితర గ్రామ పంచాయతీల్లో పోటీలు ఉత్సాహంగా జరిగాయి.

వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లిలో క్రీడలను పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశవరావు ప్రారంభించి మాట్లాడారు. ఎంపీటీసీ సభ్యుడు బి.మోహనరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కంచిలి: 'ఆడుదాం-ఆంధ్రా'ను గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కంచిలిలో క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయం ఉన్నారు.

ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు

పలాస: మండంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో క్రీడా పోటీలు జరిగాయి. బొడ్డపాడు క్రీడా మైదానంలో జరిగిన పోటీలను ఎంపీటీసీ సభ్యుడు మద్దిల పాపారావు, సర్పంచి తామాడ మదన్ ప్రారంభించారు. సర్పంచులు దువ్వాడ వామాక్షి, శాసనపురి తిరుమలరావు, దువ్వాడ రవి, ఎస్.సీమాన్ పాల్గొన్నారు.

కాశీబుగ్గలో..

కాశీబుగ్గ: కాశీబుగ్గ జెడ్పీహెచ్ స్కూల్ మైదానంలో క్రీడా పోటీలను మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, కౌన్సిలర్ పి.సాదరావు, కోఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్, అంబటి ఆనందరావు, పీఈటీలు పట్ట తవిటయ్య, హరినాథ్, తెలుకల గణేష్, ఏఈ అవినాష్ పాల్గొన్నారు.

ఆరోగ్యానికి మేలు..

కోటబొమ్మాళి: క్రీడలు ఆరోగ్యానికి మేలు చేస్తామయని జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు అన్నారు. కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోటీలను ప్రారంభించి మాట్లాడారు. తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ పాల్గొన్నారు. మహసాహెబ్‌పేట సచివాలయంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, చీపుర్లపాడులో సర్పంచ్ నేతింటి అప్పలస్వామి పోటీలను ఆరంభించారు. ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, సర్పంచ్ కాళ్ల సంజీవరావు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలకు పెద్దపీట

ఇచ్ఛాపురం: గ్రామీణ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. స్థానిక శ్రీసురంగి రాజా క్రీడామైదానంలో నిర్వహించిన క్రీడా పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. కమిషనర్ ఎస్.రమేష్, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి పాల్గొన్నారు.

పలాస: బ్రాహ్మణతరాలో క్రీడా పోటీలను ఆర్డీవో భరత్‌నాయక్ ప్రారంభించారు. క్రీడల ఆవసరాన్ని వివరించారు. దేహదారుఢ్యానికి క్రీడలు బాగా ఉపకరిస్తాయని చెప్పారు. ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, సర్పంచ్ బాడాన ఉష పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: కొళిగాంలో క్రికెట్ క్రీడాకారులతో సమన్వయకర్త పిరియా సాయిరాజ్



సంతబొమ్మాళి: నౌపడలో పోటీలను ప్రారంభిస్తున్న దువ్వాడ వాణి



సంతబొమ్మాళి: భావనపాడులో పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు వసంతరెడ్డి



సోంపేట: క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



మందస: హరిపురంలో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ డొక్కరి దానయ్య



నందిగాం: కూతపెట్టి కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న పేరాడ తిలక్



వజ్రపుకొత్తూరు: అమలపాడులో క్రీడలను ప్రారంభిస్తున్న సర్పంచ్ బాలరాజు



వజ్రపుకొత్తూరు రూరల్: పోటీలను ప్రారంభిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు మధుకేశవరావు



పలాస: బొడ్డపాడులో మహిళల కబడ్డీ పోటీలు



కోటబొమ్మాళి: క్రీడలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు



ఇచ్ఛాపురం: క్రీడాజ్యోతి ప్రజ్వలనతో పోటీలను ప్రారంభిస్తున్న సాయిరాజ్, నర్తు రామారావు

ప్రతీ ధాన్యం గింజ కొంటాం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కవిటి: రైతులు ఖరీఫ్ సీజన్‌లో పండించిన ప్రతీ ధాన్యం గింజనూ కొనుగోలు చేసి అన్నదాతకు బాసటగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తోందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. జగతి రైతుభరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతీ రైతు ఈ-క్రాప్‌లో వివరాలు నమోదు చేసుకున్న మేరకు మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. దళారీల ప్రమేయం లేకుండా రైతుల బ్యాంకు ఖాతాలోకి అమ్మకం చేసిన ధాన్యానికి సరిపోయే నిధులు ప్రభుత్వం జమచేస్తోందన్నారు. రైతులకు సబ్సిడీపై రబీ ఆరుతడి విత్తనాల్ని పంపిణీ చేసినట్లు వ్యవసాయ సహాయకుడు శ్రీకల్యాణ్ తెలిపారు. కార్యక్రమంలో సోంపేట సబ్‌డివిజన్ ఏడీఏ జగన్మోహనరావు, వ్యవసాయాధికారులు బొర్ర నరసింహమూర్తి, సత్యన్నారాయణ, ఎంపీపీ కడియాల పద్మ, కడియాల ప్రకాష్, దేవరాజ్‌సాహూ, పూడి నేతాజీ, పూడి వరప్రసాద్, వై.నీలయ్య, ఎన్ని అశోక్, ఎస్పీ నారాయణ స్వామి, పీఎంతిలక్ ఉన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

వ్యక్తిగత ఉనికి కోసమే బైక్ ర్యాలీలు

- టీడీపీ పాలనలో ప్రజా ప్రయోజనం శూన్యం
- టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి

టెక్కలి: గడచిన నాలుగున్నరేళ్లలో ఎక్కడా కనిపించని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు.. ఎన్నికలు సమీపిస్తుండడంతో బైక్ ర్యాలీ అంటూ ప్రజలను మభ్యపెట్టి వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాపత్రయ పడుతున్నారని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి ధ్వజమెత్తారు. టెక్కలిలోని తన కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. గడచిన టీడీపీ పాలనలో జిల్లా, టెక్కలి నియోజకవర్గంలో ఎక్కడైనా శాశ్వతమైన ప్రజా ప్రయోజనమైన కార్యక్రమాలను నిర్వహించారా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో కింజరాపు కుటుంబం కేవలం తన స్వార్థమైన రాజకీయాల కోసం తప్పా ప్రజల కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. వారి ఆస్తుల జాబితాను పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతోందన్నారు. నియోజకవర్గ స్థాయిలో టీడీపీలో కేవలం వారి కుటుంబానికే తప్పా ఇతర నాయకులకు ఎక్కడైనా రాజకీయ అవకాశం కల్పించారా అని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో నియోజకవర్గంలో చేసిన శాశ్వతమైన అభివృద్ధి, సంక్షేమంపై బహిరంగంగా శ్వేతపత్రం విడుదల చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, అచ్చెన్నకు దమ్ముంటే 14 ఏళ్ల టీడీపీ పాలనలో చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయగలరా అని నిలదీశారు. గతంలో పోర్టు నిర్మాణం పేరుతో టీడీపీ నాయకులు ఓట్లు దండుకున్నారు తప్పా ఏనాడు చిత్తశుద్ధితో కార్యాచరణ చేయలేదన్నారు. 70 ఏళ్ల కలను నిజం చేస్తూ శంకుస్థాపన చేసిన తొమ్మిది నెలల్లోనే పోర్టు పనులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేగంగా చేయిస్తున్నారన్నారు. సీఎం జగన్ సంక్షేమ పాలనపై ఎవరిని అడిగినా చెబుతారన్నారు. టీడీపీ నాయకులకే భవిష్యత్ గ్యారంటీ లేకుండా పోయిందని, ప్రజలకు ఎటువంటి మేలు చేయని టీడీపీ నాయకులు ఏం ముఖం పెట్టుకుని బైక్ ర్యాలీలు చేస్తున్నారని నిలదీశారు. కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలను సక్రమంగా ముఖ్యమంత్రి అమలు చేశారన్నారు. ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, సర్పంచ్ జి.మోహన్‌రెడ్డి, నాయకుడు తోట లోకేశ్వరరావు ఉన్నారు.



మాట్లాడుతున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

పోర్టు పరిశీలనను జయప్రదం చేయండి

టెక్కలి: సంతబొమ్మాళి మండలం మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు పరిశీలన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గురువారం ఉదయం 10:30 గంటలకు జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులంతా పోర్టు పనులను పరిశీలిస్తారన్నారు.. పరిశీలన కార్యక్రమానికి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

రఘురాథ్ కుటుంబానికి పరామర్శ

ఇచ్ఛాపురం రూరల్: బొడ్డబడ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా సేవలు అందిస్తున్న రఘునాథ్‌పాడీ ఆకస్మిక మృతి వైఎస్సార్‌సీపీకి తీరని లోటని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. రఘునాథ్ కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తంరెడ్డి ఉన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

వజ్రపుకొత్తూరు: గరుడభద్ర- పల్లిసారధి రహదారి పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. సర్పంచ్ గూడ గిరిజ గరుడభద్ర ఉన్నత పాఠశాల వద్ద రహదారి లెవిలింగ్ పనులు ప్రారంభించారు. గత టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేయడంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మంత్రి సీదిరి అప్పలరాజు కృషితో ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉదయ్ కుమార్ చొరవతో పనులు ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ నేతలు గూడ ఈశ్వరరావు, రాజాం ఎంపీటీసీ సభ్యులు సుగుణమ్మ, సర్పంచ్ పి.గీతారాణి, సచివాలయ కన్వీనర్ ఎ. దానేసు పాల్గొన్నారు.

క్రీడాకారుల ప్రతిభకు గుర్తింపు

ఇచ్ఛాపురం: గ్రామీణస్థాయిలో ఉన్న క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'ఆడుదాం-ఆంధ్రా' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. పురపాలకం సంఘ కార్యాలయం ఆవరణలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను గుర్తించి వారిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా ప్రోత్సహించడమే కార్యక్రమం ముఖ్యఉద్దేశమన్నారు. సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, ఎంపీపీ బోర పుష్ప, వైస్ ఎంపీపీ వివేకానంద, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర, వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, ఏఎంసీ బాబురావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ కన్వీనర్లు సాలిన ఢిల్లీ, ఆశి పురుషోత్తం, పార్టీ నాయకులు పిలక సంతోష్, పరపటి కోటి, చాట్ల తులసీదాస్, నీలాపు ఢిల్లీ, కారింగి మోహన్‌రావు, నర్తు ప్రసాద్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో సమన్వయకర్త పిరియా సాయి రాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు

రీ సర్వేతో రైతులకు మేలు

వజ్రపుకొత్తూరు: జగనన్న శాశ్వత భూ హక్కు-భూరక్ష పథకంలో భూముల రీ సర్వే రైతులకు ఎంతో మేలు చేస్తుందని అమలపాడు సర్పంచ్ దున్న రత్నం బాలరాజు అన్నారు. గ్రామంలో డ్రోన్‌తో సర్వే ప్రక్రియను మంగళవారం ప్రారంభించారు. సర్వే విధానాన్ని రైతులకు సర్పంచ్, రెవెన్యూ, సర్వే అధికారులు మంగళవారం వివరించారు. ఉప సర్పంచ్ కారాడ గిరిబాబు, లింగరాజు, సర్వేయర్ సోమేష్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

అగ్నిప్రమాద బాధితుడికి సాయం

కంచిలి: టెంబుర గ్రామానికి చెందిన మిధున్ ప్రధాన్‌కు చెందిన ఇల్లు కాలిపోయింది. దీంతో అతని కుటుంబాన్ని రాష్ట్రసీడాప్ చైర్మన్ సాడిశ్యాం ప్రసాద్ రెడ్డి మంగళవారం పరామర్శించి.. కొంత నగదును అందజేశారు. ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్ హరిబందు జన్ని, మండల జేసీఎస్ కన్వీనర్ కొనపల సురేష్ ఉన్నారు.